క్లుప్తంగా

ఎమ్మెల్యే పరామర్శ

లావేరు: తామాడ పంచాయతీ మాజీ సర్పంచ్ గొర్లె ఉగాదినాయుడు అనారోగ్య సమస్యతో శుక్రవారం రాయిలింగారిపేటలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు తదితరులు ఉన్నారు.

శ్యామ్‌ప్రసాద్‌కు ఘన నివాళులు



శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

శ్రీకాకుళం న్యూకాలనీ: భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశభక్తుడని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు అన్నారు. శుక్రవారం శ్యామ్‌ప్రసాద్ పుణ్యతిథి(బలిదాన దినోత్సవం) సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని బీజేపీ ఈ-లైబ్రరీ కన్వీనర్ చల్లా వెంకటేశ్వరరావు శక్తి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖర్జీ చిత్రపటానికి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షు డు బిర్లంగి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు



లహరిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

శ్రీకాకుళం న్యూకాలనీ/శ్రీకాకుళం: అరసవిల్లి జంక్షన్ సమీపంలో కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఎంపీసీఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్న అలజింగి లహరి ప్రతిభ కనబర్చింది. క్యాంపస్ డ్రైవ్‌లో ఇంటెల్లిపాట్ సంస్థకు రూ.7.25 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల డైరెక్టర్ బీఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ శుక్రవారం అభినందించారు.

సేవలే గుర్తింపునిస్తాయి



హౌసింగ్ డీఈ రామ్మూర్తిని సన్మానిస్తున్న సాయికుమార్

రణస్థలం: గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారిగా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న జి.రామ్మూర్తిని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, ప్రజాప్రతినిధులు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, హౌసింగ్ ఏఈ ఎం.మోహన్‌రావు, నాయకులు మహంతి చినరామినాయుడు, కంబపు రామిరెడ్డి, బొమ్మలాట శ్రీరాములు, సింక అప్పారావు, పిన్నింటి లక్ష్మంనాయుడు, లంక పాపారావు తదితరులు పాల్గొన్నారు.

శివారు భూములకూ సాగునీరు



కుడికాలువ పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్ : నారాయణపురం కుడికాలువ ద్వారా శివారు భూములకూ సాగునీరు అందించటం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామనిఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ముద్దాడ, ధర్మవరం గ్రా మాల పరిధిలో కాలువలో జరుగుతున్న మరమ్మతు పనులను శుక్రవారం పరిశీలించారు. కాలువ విస్తరణ, సిల్ట్ తొలగింపు, జంగిల్ క్లియరెన్స్ పూర్తి స్థాయిలో చేపట్టనున్నట్లు వివరించారు. ఈయనతో పాటు బెండు రామారావు ఉన్నారు. కాగా, ఎచ్చెర్ల మండలం ధర్మవరంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఎంఈఓలకు అభినందనలు



పుష్పగుచ్ఛాలు అందిస్తున్న ఉపాధ్యాయులు

లావేరు: మండలంలో నియమితులైన ఎంఈఓ-1 ఎల్.ఈశ్వరరావు, ఎంఈఓ-2 ఎం.మురళీకృష్ణారావులను యూటీఎఫ్ జిల్లా నాయకుడు యండ ఉమాశంకర్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు, ఉపాధ్యాయులు శుక్రవారం కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు.

కన్నబిడ్డలా వచ్చాడు..
కష్టాలను తీర్చాడు..!


- బతుకులకు భరోసా ఇస్తున్న పింఛన్లు
- ఇంటికే వచ్చి అందిస్తున్న వలంటీర్లు
- ఆనందంలో లబ్ధిదారులు



జి.సిగడాం మండలం దేవరవలసకు చెందిన వీరి పేర్లు ఎస్.రమణమ్మ, మంగమ్మ. ఇద్దరూ తల్లీకుమార్తెలు. అంగవైకల్యం కారణంగా మంగమ్మకు వివాహం కాలేదు. గతంలో జీవనోపాధి కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇద్దరికీ పింఛన్లు మంజూరయ్యాయి. వైఎస్సార్ ఆసరా వంటి పథకాలు సైతం వర్తించాయి. నాలుగేళ్ల జగనన్న పాలనలో వివిధ పథకాల రూపంలో రూ4లక్షల 36 వేలు అందాయి. ప్రతి నెలా ఒకటో తారీఖున ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి పింఛన్ అందిస్తుండటంతో నిశ్చింతంగా జీవనం సాగిస్తున్నారు. ఎవరిపైనా ఆధారపడకుండా స్వేచ్ఛగా బతుకుతున్నామని తల్లీకుమార్తెలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెద్దకొడుకులా ఆదుకున్న జగన్‌బాబు కలకాలం ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు.



సంక్షేమానందంలో మహిళలు



జి.సిగడాం:

ఒకప్పుడు పింఛన్ కోసం నానా ఇబ్బందులు పడాల్సి వచ్చేది. కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా మంజూరయ్యేది కాదు. ముఖ్యంగా జన్మభూమి కమిటీల ఆమోదం ఉంటేనే పింఛన్‌కు మోక్షం కలిగేది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వచ్చాక పరిస్థితి మారింది. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా పింఛన్లు మంజూరవుతున్నాయి. దీంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో..

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టీడీపీకి అనుకూలంగా ఉంటేనే పింఛన్లు మంజూరు చేసేవారు. అది కూడా జన్మభూమి కమిటీలు ఆమోదిస్తేనే. అవి కూడా సకాలంలో అందేవికాదు. టీడీపీ హయాంలో జి.సిగడాం మండలంలో 2569 మందికి వివిధ రకాల పింఛన్లు మంజూరు చేయగా, జగనన్న ప్రభుత్వ హయాంలో 8865 మంది పింఛన్లు అందుకుంటున్నారు. ఇన్ని వేల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే ఉదయం 4 గంటలకే వలంటీర్లు ఇంటి తలుపు తట్టి అందిస్తున్నారు. సాయంత్రానికి కల్లా పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఒకవేళ అనారోగ్య పరిస్థితుల్లో ఆస్పత్రుల్లో చికిత్స పొందితే అక్కడికే వెళ్లి పింఛన్లు అందించి ఆసరాగా నిలుస్తున్నారు. టీడీపీ హయాంలో ప్రతి నెలా ఐదో తేదీ నుంచి నెలాఖరు వరకు పంపిణీ ప్రక్రియ కొనసాగేది. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది.

అర్హులందరికీ పింఛన్లు



రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికీ పింఛన్లు అందిస్తున్నాం. ఇప్పటికే మండల వ్యాప్తంగా 8865 పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిని గ్రామ వలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు ఇంటికే వెళ్లి అందజేస్తున్నాం. పెంచిన పింఛన్ మొత్తంతో లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారు.

– ఎస్.శ్రీనివాసరావు ఇన్‌చార్జి ఎంపీడీఓ, జి.సిగడాం

నెల జీతం మాదిరిగా..



నా వయస్సు 60 ఏళ్లు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాను. ప్రతి నెలా డయాలసిస్ చేసుకోవాల్సి ఉంటుంది. వైద్యం కోసం ఎంతో ఖర్చుచేశాం. ఇలాంటి సమయంలో జగన్‌బాబు డయాలసిస్ పింఛన్ కింద ప్రతి నెలా రూ.10 వేలను వలంటీర్ ద్వారా ఇంటికే తెచ్చి అందిస్తున్నారు. నెలనెలా జీతంలా పింఛన్ అందిస్తున్న జగన్‌బాబు వందేళ్లు పరిపాలించాలి. సీఎం జగన్ మాలాంటి పేదలకు దేవుడయ్యాడు.

– అలపన దుర్గారావు, డయాలసిస్ పింఛన్ లబ్ధిదారు, జి.సిగడాం

రుణపడి ఉంటాం



మేం రక్తహీనతతో బాధపడుతున్నాం. ప్రతి నెలా ఇద్దరికీ తప్పనిసరిగా రక్తం మార్పిడి చేయాలి. అమ్మా నాన్న కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జగన్ మామయ్య ప్రతినెలామాకు ఇద్దరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.20 వేలు పింఛన్ రూపం అందిస్తున్నారు. ఇటీవలే వైద్యం కోసం రూ.30 లక్షలు సైతం మంజూరు చేశారు. జగన్ మామయ్యకు రుణపడి ఉంటాం.

– పొంద్రంగి తిరుపతిరావు, యశ్వంత్, పింఛన్ లబ్ధిదారులు, డి.ఆర్.వలస

పెద్దకొడుకులా..



నాకు ఎవ్వరూ లేరు. వయస్సు 85 ఏళ్లు. జగన్ బాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మంజూరు చేసి ఆదుకున్నారు. ప్రతి నెలా ఇంటికే వచ్చి పింఛన్ అందిస్తున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా అందుతున్న రూ.2750తో అవసరమైన మందులు, సరుకులు కొనుగోలు చేసుకుని ఆనందంగా జీవిస్తున్నాను. మాలాంటి వృద్ధులను, పేదలను ఇంటిలో కూర్చోపెట్టి పోషిస్తున్న జగన్‌బాబు పెద్దకొడుకుతో సమానం.

– గాలి తవిటమ్మ, వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారు, జి.సిగడాం

రాజకీయ పార్టీల సమావేశం నేడు

రణస్థలం: రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటర్ల జాబితా సవరణ, చేర్పుల మార్పులపై తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఎచ్చెర్ల నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, డిప్యూటీ కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు.

కొంగరాంలో వైద్య శిబిరం

ఎచ్చెర్ల క్యాంపస్: కొంగరాంలో శుక్రవారం రాగోలు జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ గుండ భాగ్యశ్రీ ప్రారంభించారు. డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో బృందం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం



క్యాష్ వాహనాలను ప్రారంభిస్తున్న రీజనల్ హెడ్ వెంకట్ తిలక్

శ్రీకాకుళం అర్బన్/శ్రీకాకుళం: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని యూనియన్ బ్యాంకు రీజనల్ హెడ్ వెంకట్ తిలక్ అన్నారు. శ్రీకాకుళంలోని మహిళా కళాశాల రోడ్డులోని యూనియన్ బ్యాంకుకు సంబంధించిన మూడు నూతన క్యాష్ వాహనాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం, పార్వతీపురం జిల్లాలు కలసి ఇక్కడ రీజియన్‌గా ఉన్నాయని తెలిపారు. యూనియన్ బ్యాంకు మొత్తం 56 బ్రాంచ్‌లు కలిగి రూ.6,600 కోట్ల మేర లావాదేవీలు నిర్వహిస్తోందని చెప్పారు. మూడు వాహనాల ద్వారా అన్ని బ్రాంచ్‌లకు సకాలంలో నగదు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీసీ బ్రాంచ్ మేనేజర్‌నూకరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

శతశాతం లబ్ధి చేకూర్చేందుకే ‘జగనన్న సురక్ష’

గార: లబ్ధిదారులకు శతశాతం మేలు చేకూర్చేందుకు ‘జగనన్న సురక్ష’ పేరిట ప్రభుత్వం నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శుక్రవారం గార మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకం వర్తింపులో సమస్య ఉంటే ఆన్‌లైన్ చేసి పరిష్కరిస్తామన్నారు. అనంతరం జరిగిన సమీక్షలో విద్యుత్ శాఖ పనితీరుపై ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అసంతృప్తి వ్యక్తం చేశారు. తహశీల్దార్ జెన్ని రామారావు మాట్లాడుతూ రెవెన్యూ పరంగా అన్ని సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, అందరికీ న్యాయం చేస్తామన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ మార్పు సుజాతమ్మ, ఎంపీడీవో సంజీవ రమణయ్య, వైస్ ఎంపీపీలు అంధవరపు బాలకృష్ణమూర్తి, అరవల రామకృష్ణ, మార్పు పృథ్వీరాజ్, కొయ్యాన నాగభూషణం, యాళ్ల నారాయణమూర్తి, సుగ్గు లక్ష్మీనరసింహాదేవి, గొండు జయరాం, ముద్దాడ గోవిందరావు, ఊట అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ‘జగనన్న సురక్ష’ సీఎం ప్రసంగాన్ని శ్రీకాకుళం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు స్థానిక శ్రీఫంక్షన్‌హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి, నగర అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, ఎన్ని ధనుంజయరావు, ఎం.ఎ రఫీ, మూకళ్ల తాతబాబు, అంబటి శ్రీనివాసరావు, ఎంఏ బేగ్, ఆలుగుబెల్లి నాగభూషణరావు, అంధవరపు రమేష్, ఎండ రమేష్, గుంట జ్యోతి పాల్గొన్నారు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వర్చువల్ విధానంలో వీక్షిస్తున్న నగర వైఎస్సార్ సీపీ నాయకులు



జి.సిగడాం: సీఎం సందేశం వింటున్న నాయకులు, అధికారులు

రణస్థలం: ప్రతి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. రణస్థలం ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించిన సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.దుర్గారావు, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, మండల విస్తరణ అధికారి ఏ.ప్రభాకరరావు, ఎంఈఓ ఎ.త్రినాథరావు, విద్యుత్ ఏఈ ఎం.శ్రీనివాసరావు, ఏపీఓ శ్రీనివాసనాయుడు, ఏపీఎం వెంకటరత్నం, వ్యవసాయశాఖ ఏఓ డి.విజయభాస్కర్, ఐసీడీఎస్ పీఓ ఝాన్సీ, వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి పెదరామినాయుడు పాల్గొన్నారు.

లావేరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెదలింగాలవలస పంచాయతీ సర్పంచ్ లుకలాపు యశోద, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం పెదలింగాలవలసలో జగనన్న సురక్షపై అవగాహన కల్పించారు. అధికారులే నేరుగా గ్రామాల్లోనికి వచ్చి 11 రకాల సేవలను ఉచితంగా అందజేస్తారని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.రమణ, మాజీ సర్పంచ్‌లు శివాంగం నాగరాజు, గొర్లె రామినాయుడు, వార్డు మెంబర్లు ఇప్పిలి కృష్ణ, నాయకులు వాళ్లే పెదదాలినాయుడు, జగ్గురోతు రాము, చిలకపల్లి దామోదరరావు, నెల్లి బలరాం, బొబ్బాది అప్పలనాయుడు, మీసాల నారాయణరావు, పతివాడు గురునాయుడు, అప్పలరాములు, వలంటీర్లు పాల్గొన్నారు.

జి.సిగడాం: అర్హతలు ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందజేస్తామని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, మండల జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, వైస్ ఎంపీపీలు తోలేటి వెంకటరావు, మీసాల రాంబాబు, సర్పంచ్‌లు ముద్దాడ గౌరీ, బుడారి లక్ష్మణరావు, బొల్లా జనార్దనరావు, మావిడి శ్రీనివాసరావు, బాలి రమేష్‌నాయుడు, ధర్మరాజ్, గోవిందరావు, లక్ష్మణరావు, అలపాన శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఈలు శ్రీవల్లి, బగాది భాగ్యలక్ష్మి, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.



రణస్థలం: జగనన్న సురక్ష ప్రారంభం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

శ్రీకాకుళం రూరల్: పేదల కోసం ఉద్దేశించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్ప దివ్య కోరారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లా డారు. తహశీల్దార్ ఎస్.వెంకటరావు, ఎంపీడీఓ రామ్మోహన్, ఈఓపీఆర్‌డీ ప్రకాశ్‌రావు, ఏఓ ఉషాకుమారి, సుజాత పాల్గొన్నారు.



గార: మాట్లాడుతున్న ఎంపీపీ గొండు రఘురామ్



శ్రీకాకుళం రూరల్: వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నాయకులు



లావేరు: పెదలింగాలవలసలో అవగాహన కల్పిస్తున్న ఏఎంసీ మాజీ డైరెక్టర్ అప్పలనాయుడు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



కొత్తరౌతుపేటలో వర్షంలోనే లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్

లావేరు: పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం కొత్తరౌతుపేట, సూర్యనారాయణపురం, పాతరౌతుపేట గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఓవైపు వర్షం పడుతున్నప్పటికీ ప్రతి ఇంటికీ ఎమ్మెల్యే వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ప్రతి కుటుంబం ఆనందం ఉండాలన్న ఉద్దేశంతో నవరత్నాలు పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి మళ్లీ సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సురేష్ కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు గొర్లె సూర్యప్రకాష్, ఎంఈవో-2 మజ్జి మురళీకృష్ణారావు, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఎల్.అప్పన్న, బి.శివబాబు, ఏపీఎం ఎం.మాధవీలత, తామాడ మాజీ సర్పంచ్ పాలిశెట్టి మధుబాబు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, మాజీ ఎంపీటీసీ రఘుమండల కృష్ణ, ఎంపీటీసీ ఆర్.నారాయణరావు, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మీ, నాయకులు కొమ్ము సాయికుమార్, నడుపూరి రాంబాబు, వెంకటరావు, సింహాద్రినాయుడు, సోమేష్, ఏఈలు ఎల్.అప్పన్న, ఎం.రమేష్, ఎంఈఓ ఈశ్వరరావు, ఏపీఎం బి.మాధవీలత, ఏపీఓ ఆర్.సత్యవతి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి వీడ్కోలు



ప్రభాకరరావును సత్కరిస్తున్న గ్రామస్తులు

ఎచ్చెర్ల: ముద్దాడ పంచాయతీ కొయ్యవానిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 8 ఏళ్లగా విశేషమైన సేవలు అందించిన ఉపాధ్యాయుడు శీపాన ప్రభాకరరావుకు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ప్రభాకరరావు రణస్థలంలోని పీఎస్‌పాలెం పాఠశాలకు బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో ప్రస్తుత టీచర్ బమ్మిడి పూర్ణిమ, సర్పంచ్ ముద్దాడ శంకర్, వార్డు సభ్యులు తంగి రాము, ఎస్ఎంసీ చైర్మన్ యాళ్ల చిరంజీవి, వైస్ చైర్మన్ గాయిత్రి, బట్న మాలచ్చి, బట్న గణేష్, కొయ్యాన రమణ, కె.శ్యామలరావు, బి.సంతోష్‌కుమార్, రాము, గణేష్, చిరంజీవి, కిషోర్, రామారావు, వైకుంఠం, అప్పారావు సింహాద్రి పాల్గొన్నారు.

నరసింహావతారంలో జగన్నాథుడు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేట, ఇలిసిపురంలో జగన్నాథస్వామి శుక్రవారం వరాహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొండేటివీధిలోని శివకామేశ్వరస్వామి ఆలయం వద్ద మోహినీ అవతారం, పొంద్రంగి వీధి రామమందిరంలో గోవర్ధన గిరిధారిగా, గార మండలం కళింగపట్నం పంచాయతీ పెద్దపల్లిపేటలో కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.



ఇల్లీసుపురంలో వరాహావతారంలో..



గార: పెద్దపల్లిపేటలో కూర్మావతారంలో..